
ఆదివారం, 01-07-2018
విజయభాను
HAPPY
శ్రీ చొక్కాకుల
జన్మదినోత్సవ
ప్రత్యేక సంచిక
ఆలోచనలను... ఆశయాలుగా
ఆశయాలను... వాస్తవాలుగా
వాస్తవాలను... విజయాలుగా
విజయాలను... విశిష్టసేవలుగా
సేవలు... చరిత్ర తిరగరాసే రీతిగా..
నూతన పంథాను సృష్టిస్తున్న
మీ గమ్యం...
మాకు ఆదర్శ కావాలని కోరుతూ
గౌ॥శ్రీ॥ చొక్కాకుల వెంకటరావు గారికి
హృదయ పూర్వక
జన్మదిన
శుభాకాంక్షలు
గౌ॥ శ్రీ॥ చొక్కాకుల వెంకటరావు గారు
బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు
చొక్కాకుల ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు
మీ
ఆదిరెడ్డి అప్పారావు

# చొక్కాకుల కేరాఫ్ కృషి, పట్టుదల



కృషి, పట్టుదల, కార్యదక్షత, నిస్వార్థసేవ, ఆధ్యాత్మికత, రాజకీయ చతురత కలగలిపిన వ్యక్తికి చిరునామాయే చొక్కాకుల. ఆయన గురించి నగరంలో తెలియని వారుండరంటే అతిశయోక్తి కాదు. ఎవరికైనా, ఎప్పుడైనా అవసర మున్నదనుకుంటే.. నీ ముందు నేనున్నానుగా నీకెందుకు భయం.. నీకు కావలసిన సాయం నేను చేస్తాను.. ధైర్యంగా ఉండు అని చెప్పి ఆపద్బాంధవునిగా.. వెన్నుదన్నుగా నిలిచే వ్యక్తి, నిగర్వి, త్యాగశీలి, సేవాదురంధరుడు చొక్కాకుల వెంకటరావు. అపదలో ఉన్న వారిని ఆదుకొనుటలో ఆయనది అందెవేసిన చేయి అని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఎంతటివారైనా, ఎటువంటి సంఘటనైనా రాజకీయంగా గానీ, ఆర్థికంగా గానీ మనోధైర్యాన్ని కల్పించి మనసెరిగిన మనిషిగా సమాజంలో తీర్చిదిద్దబడిన మహామనీషి చొక్కాకుల వెంకటరావు గారు గురించి ఎంత చెప్పినా తక్కువే.

ఆప్యాయత, అనురాగాలకు ఆయనే కాదు.. ఆయన కుటుంబం కూడా పెట్టింది పేరుగా, ఎవ్వరినైనా ఆదుకునే మహా'లక్ష్మి'గా ఆయన సతీమణి చూపించే ఆదరాభిమానాలు బహుమెండు. ముత్యాల్లాంటి పిల్లలతో ఆ కుటుంబం ఎప్పుడూ ఆదర్శప్రాయంగా ఉంటూ నలుగురి నోట్లో నాలుకలా మెసిలే వ్యక్తి చొక్కాకుల కుటుంబ సభ్యులు అని చెప్పడం అతిశయోక్తి కాదు.

చొక్కాకుల వెంకటరావు 1959లో సబ్బవరం మండలం రాములమ్మ గ్రామంలో జన్మించారు. వారి తల్లిదండ్రులు మహాలక్ష్మమ్మ, దేవుడు. చిన్నతనం నుంచి చదువులో స్ఫురద్రూపి. చదువునందే కాక ఆట పాటలయందు కూడా అత్యుత్సాపరుడే.

ఆంధ్రా యూనివర్శిటీ నుండి బి.ఎ., డిగ్రీ పట్టా అందుకున్నారు. అతని జీవిత భాగస్వామిగా లక్ష్మిని వివాహం చేసు కున్నారు. తరువాత ఇద్దరు పిల్లలతో కుటుంబం సాఫీగా సాగి పోతోంది. వ్యాపార రీత్యా విశాఖపట్నంలో లక్ష్మి ఎంటర్‌ప్రైజెస్ సంస్థను ఏర్పాటు చేసిన నాటినుండి ఆయన జీవితంలో వెనుదిరిగి చూడలేదు. తాను పట్టిందల్లా బంగారం అన్న సామెతగా తన వ్యాపారం దినదినాభివృద్ధి చెంది ఆ రంగంలో నిష్ణాతులై ఉన్నత స్థానాలకు చేరుకున్నారు. అంతమాత్రాన వ్యాపారమే ధ్యేయం కాకుండా ఆ వ్యాపారంలో వచ్చిన లాభాలలో కొంత పేదవారికి సేవ చేయడం, అభాగ్యులను ఆదుకోవడానికి ఖర్చు చేస్తున్నారు. కొన్నాళ్లకు మానవ సేవకు ప్రతి రూపంగా నిలిచారనడంలో ఎంత మాత్రం అతిశ యోక్తి లేదు. సమాజ సేవ విస్తృ తంగా చేపట్టాలనే ఉద్దేశంతో చొక్కాకుల ఛారిట బుల్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి తద్వారా బహుళ ప్రయోజ నకరమైన కార్యక్రమాలు చేపడుతు న్నారు. పేద విద్యార్థుల చదువులకు, సమాజంలో అట్టడుగు వర్గాల వారి సంక్షేమానికి అనేక సేవా కార్యక్రమాలు చేపడతున్నారు. కుటుంబాన్ని పోషించుకోవడమే భారంగా ఉన్న ఎన్నో కుటుంబాలకు ఉపాధి మార్గాలు చూపించిన మహానుభావుడాయన. ఉన్నత భావాలు, మహోన్నతమైన ఆశలు, ఆశయాలతో భారీ సామాజిక కార్యక్రమలు చేపట్టారు. ఇందులో భాగంగా ఆకలితో అలమటించే అన్నార్తులకు వచ్చిన బాధితులను ఓదార్చి వారి వైద్యసహాయం నిమిత్తం అయ్యే ఖర్చును తానే భరించేవారు చొక్కాకుల. క్రీడారంగంలో కూడా విశేష ప్రతిభ కనబరిచిన వారికి



# చొక్కాకుల కేరాఫ్ కృషి, పట్టుదల





కాలిపోయిన విద్యార్థిని పరామర్శించి ఆ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న చొక్కాకుల తదితర సభ్యులు.

ప్రోత్సాహకాలు ఇచ్చి వారి ప్రతిభను ఇనుమడింపజేసేవారు.

ఈ మధ్య ఢిల్లీలో నిర్భయపై జరిగిన అత్యాచారం ఘటనకు స్పందించి కొవ్వొత్తుల ప్రదర్శన, భారీ నిరసనలు తెలిపారు. అదే విధంగా క్రీడలలో ప్రతిభ కనబరిచిన వారికి వారిలో దాగిఉన్న క్రీడాస్ఫూర్తిని ద్విగుణీకృతం చేసేందుకు వారిని ప్రోత్సహిస్తూ క్రీడా పరికరాలను, బాక్సింగ్ కిట్లను అందజేసి మహానగరానికి మకుటాయ మానంగా అంతర్జాతీయ కీర్తి సిద్ధించడంలో చొక్కాకుల కృషి వెలకట్టలేనిది. పురాతన దేవాలయాల జీర్ణోద్ధరణ చేపట్టడంలో భాగంగా వాటికి పూర్వవైభవం తెప్పించడానికి అవసరమైన నిధులను తన సొంత ఖర్చుతో నిర్మించిన పరమ భక్తుడు. నూతనంగా నిర్మించిన ఎన్నో దేవాలయాలకు తన వంతు ఆర్థిక సహాయాన్ని ఇతోధికంగా అందించారు.

ఆధ్యాత్మికతలో భాగంగా ఎన్నో దేవాలయాలలో పండగ, పర్వ దినాలలో భారీ అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

### భక్తులకు తీర్థప్రసాద వితరణ

వితరణ చేయడంలో తన శక్తివంచన లేకుండా భూరి విరాళాలు సమర్పిం చారు. కళలు, కళాకా రులన్న చొక్కాకులకు మక్కువ ఎక్కువ. కళాకారులలో కళానైపుణ్యాన్ని ఉద్విగ్నం చేసేందుకు వారిని ఆర్థికంగా ఆదుకున్నారు. సమాజంలో బీదవారు, అగ్నిప్రమాద బాధితులను ఆదుకుని వారికి జీవన పునరావాసం కల్పించారు. ఇల్లు లేని వారికి, ఇల్లు కాలిపోయిన వారికి ఇళ్లు కట్టుకునేందుకు ఆర్థిక సహాయం అందించారు. విద్యార్థి దశ నుండే చదువులో రాణించడమే కాకుండా

నాయకత్వలక్షణాలను పుణికి పుచ్చుకున్న వ్యక్తి చొక్కాకుల. యువకునిగా ఉన్నప్పుడే అనేక సేవా కార్యక్రమములలో పాల్గొని కాంగ్రెస్ పార్టీలో చేరి రాజకీయ ప్రస్థానానికి శ్రీకారం చుట్టారు. ఆనాటి దివంగత ముఖ్యమంత్రి డా. వైఎస్. రాజశేఖర రెడ్డి పాలనా సంస్కరణలకు కట్టుబడి, ఆకర్షితుడై ఆయన అభిమానాన్ని చూరగొన్నారు. వ్యక్తిగతంగా సమాజ సేవ చేసేకంటే రాజకీయ పార్టీలో చేరి దేశ సేవ చేయడమే పరమవధిగా భావించి భారతీయ జనతాపార్టీలో చేరి పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పార్టీ అభివృద్ధికి పాటు పడుతూ, చొక్కాకుల చారిటబుల్ ట్రస్ట్ ద్వార తన సేవా కార్యక్రమాలు మరింత విస్తరించారు. ఇలా నిరంతర ప్రజా సేవలో నిమగ్నమైన ఆయన నిగర్వి అనడంలో సందేహం లేదు. ఎంత ధనం ఉన్నా మరణానంతరం మోసుకుపోయేది ఏమీ లేదు.. జీవించి ఉన్నత కాలం మంచి కార్యక్ర మాలు చేసి ప్రజలతో మమేకమై మంచి మనిషిగా జీవించగలిగిన నాడు మానవుడే దేవుడు అనే నిజాన్ని నమ్మి డబ్బును మనం తయారు చేస్తే అది మనల్ని పట్టుకుని ఆడి స్తుంది.. సంపాదించిన డబ్బును ప్రజా సేవకు వినియోగిస్తే అపుడు ప్రజలందరూ మనకు మిత్రులౌతారని నమ్మిన వ్యక్తి **చొక్కాకుల.**






గా॥ శ్రీ చొక్కాకుల వెంకటరావు గార్కి
హృదయపూర్వక
జన్మదిన
శుభాకాంక్షలు
గా॥ శ్రీ॥ చొక్కాకుల వెంకటరావు గారు
బగాది విజయకుమార్
గ్రేటర్ విశాఖ 39వ వార్డు, బిజెపి నాయకులు
ప్రముఖ వ్యాపార వేత్త


జన్మదిన శుభాకాంక్షలు..
గా॥ శ్రీ॥ చొక్కాకుల వెంకటరావు గారు
సూరిశెట్టి లక్ష్మణ్


గా॥ శ్రీ॥ చొక్కాకుల వెంకటరావు గార్కి
హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
స్నేహశీలి,
మృదుస్వభావి అయిన
గా॥ శ్రీ చొక్కాకుల వెంకటరావు గార్కి
అందరి మన్ననలు పొందిన
ప్రజానాయకుడికి ఇవియే
మా జన్మదిన శుభాకాంక్షలు.
ప్రతీ ఏడూ పుట్టిన రోజు పండగలు
జరుపుకోవాలని ప్రజా ఆకాంక్ష..
జన్మదిన
శుభాకాంక్షలతో...
గా॥ శ్రీ॥ చొక్కాకుల వెంకటరావు గారు
గుల్లిపల్లి చంద్రమౌళి
38వ వార్డు


గత జ్ఞాపకాలను నెమరువేస్తూ..
కొత్త ఆశలకు జీవం పోస్తూ
అభ్యుదయం ఆకాంక్షిస్తూ..
ముందుకు సాగాలని ఆశిస్తూ..
మా ప్రియతమ నాయకులు
గా॥ శ్రీ చొక్కాకుల వెంకటరావు గార్కి
జన్మదినోత్సవ శుభాకాంక్షలు
గా॥ శ్రీ॥ చొక్కాకుల వెంకటరావు గారు
కొప్పల బద్రి మాధవ్
విశాఖ వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ డైరక్టర్
35వ వార్డు ఉత్తర నియోజకవర్గం







# ఆంజనేయుని బలం



"యువరాజా! మనలో ఈ వారధిని లంఘించగల వీరుడు హనుమంతుడొకడే" అని జాంబవంతుడు హనుమంతునితో" పలికి హనుమా! లే. నూవు అనన్య సామాన్యుడివని గుర్తు చేస్తున్నానన్నాడు జాంబవంతుడు పలికె. నీకంటే శక్తిమంతులు ఈ భూమండలం మీద లేరు. వెళ్ళి సముద్ర లంఘనం సఫలం చేసుకొనిరా" అని అతని శక్తులు గుర్తుచేశాడు. తన శక్తులు గుర్తుకురాగా తోకవిదిలించి లేచాడు. వానరులందరూ హనుమంతుడిని స్తుతిస్తుంటే హనుమంతుడు భీకరాకారంతో మహేంద్ర పర్వతంపై కాలు మోపి ఒక్క ఎగురులో వారధి మీదుగా లంకకు దూసుకు పోయాడు. రామకార్యార్థియై వెడుతున్న హనుమంతునకు విశ్రాంతినిచ్చేందుకు సముద్రుడు మైనాక పర్వతాన్ని ఆదేశించేడు.

మైనాకుడు సముద్రంలోనుండి ఎదిగి హనుమదారికి అడ్డుగా నిలబడి ఆతిధ్యం స్వీకరించమని కోరగా రామ కార్యార్ధిని కనుక విశ్రమించనని కృతజ్ఞతలు తెలిపి సెలవుతీసుకొన్నాడు. హనుమంతుని శక్తిని తెలుసుకోడానికి దేవతలు సురసను పంపారు.

ఆమె హనుమంతునికి అడ్డుపడి" నాకెదురైనవారు నా ఆహారమని దేవతలు చెప్పారు. నా ఉదరంలోకి రా" అని నోరుతెరిచింది. హనుమంతుడు తన శరీరం పెంచాడు. సురస కూడా శరీరం పెంచుతూ పోయింది. ఒక్క సారి హనుమంతుడు చిన్నగా మారి ఆమె ఉదరంలోకి ప్రవేశించి గభాలున ఆమె నోరుమూసుకొనేలోగా బయటకు వచ్చేసాడు. హనుమంతుని యుక్తికి మెచ్చి సురస దీవించింది. సింహిక అనే రాక్షసి హనుమంతుడు ఎగురుతుండగా నీటిపై ఉన్న అతని నీడను పట్టి ఒక్కసారి ఆపింది.

హనుమంతుడు తన శరీరాన్ని వేగంగా పెంచి ఒక్క సారి తగ్గించుకొని రాక్షసి కడుపులోకి వెళ్ళి పేగులు చీల్చి బయటకు వచ్చాడు.

# భక్తుల పాలిట పెన్నిధి కర్మన్‌ఘాట్ ఆంజనేయస్వామి

శ్రీఆంజనేయస్వామి భక్తులపాలిట పెన్నిధి. నిత్యం రామ ధ్యానంలో వుండే ఆయనను స్మరిస్తే అన్ని రకాల భూత, ప్రేత, పిశాచ భయాలను పోగొడతాడు. ధ్యానముద్రలో స్వయంభువుగా వెలిసిన శ్రీ ఆంజనేయస్వామి అవతరించిన క్షేత్రమే హైదరాబాద్‌లోని కర్మన్‌ఘాట్ ఆలయం. వందల ఏళ్ల నుంచి భక్తులను దీవిస్తూ ధ్యానముద్రలో వున్న అంజ నాసుతుని దర్శనాన్ని చేసుకుంటే అన్ని రకాలుగా మంచి ఫలితాలు లభిస్తాయి.

ముఖ్యంగా సంతానం లేనివారు స్వామిని దర్శించి నిండుమనస్సుతో ప్రార్థిస్తే సంతానం కలుగుతుందని పెద్దలు చెబుతారు.

### రెండో ప్రతాపరుద్రునికి దర్శనం..

క్రీ.శ. 1148లో కాకతీయ సామ్రాజ్యాన్ని పరిపాలించే రెండో ప్రతాపరుద్రుడు వేటాడుతూ అలసి ఇక్కడ ఒక రాయిపై విశ్రమిస్తాడు. కాసేపటికి అతనికి పులి గాండ్రింపు శబ్దాలు వినిపించడంతో అప్రమత్తుడై విల్లంబులు ధరించి అక్కడకు వెళుతాడు.

అక్కడ ఏమి కనిపించకపోవడంతో తిరిగి రాయి వద్దకు వస్తాడు. మళ్లీ పులి గాండ్రింపు వినరావడంతో తిరిగి గాలిస్తాడు. అప్పుడు కూడా ఎలాంటి జంతువు కనిపించలేదు. అదే సమయంలో రామశబ్దం రావడంతో చేతులు జోడించి ఆ అదృశ్యమూర్తిని ప్రార్థిస్తాడు. ధ్యానం చేస్తే దర్శనమిస్తానని ఆ మూర్తి స్వరం వినిపిస్తుంది. దీంతో రాజు అక్కడ ఏకాగ్రతతో ధ్యానం చేస్తాడు. కొద్దిసేపటికి ఇక లే నాయనా అంటూ స్వరం వినిపించడంతో రాజు కళ్లు తెరిచి ఆ శబ్దం వచ్చిన చోట వెతకగా ధ్యానాంజ నేయస్వామి విగ్రహం లభ్యమైంది.

పరమానందభరితుడైన రాజు ఆ విగ్రహానికి పూజలు చేసి కోటకు తిరిగి వెళ్లిపోతాడు. ఆ రాత్రి కలలో స్వామివారు అతనికి ప్రత్యక్షమై తనకు ఆలయం నిర్మించమని ఆదేశిస్తారు. స్వామి అనుజ్ఞ ప్రకారం ఆలయాన్ని నిర్మించినట్టు చారిత్రక ఆధారాలు తెలుపుతున్నాయి. స్వామివారిని అనం తరం కాకతీయ రాజులందరూ ఇష్టదైవంగా పూజించడంతో క్షేత్ర మహిమ అన్ని ప్రాంతాలకు వ్యాపించడంతో భక్తులు వేల సంఖ్యలో స్వామి దర్శనానికి వచ్చేవారు.



స్వామివారే హెచ్చరించారు..

17వ శతాబ్దంలో గోల్కొండ సామ్రాజ్యాన్ని మొగల్ పాలకుడు ఔరంగజేబ్ స్వాధీనం చేసుకున్నాడు. అతని సైన్యంలోని కొందరు ధ్యానాంజనేయస్వామి ఆలయం వద్దకు చేరుకొని ఆలయాన్ని ధ్వంసం చేసేందుకు యత్నిం చారు. అయితే స్వామి దివ్యశక్తితో వారు విజయం సాధించ లేకపోయారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఔరంగజేబ్ స్వయంగా దాడికి దిగాడు. ఈ క్రమంలో ఆలయం వద్దకు చేరుకోగా ఆలయం నుంచి పెద్ద స్వరంతో 'మందిర్ తోడ్‌నా హైతో పహలె తుమ్ కరో మన్‌ఘట్'(ఆలయాన్ని ధ్వంసం చేయాలనుకుంటే మనస్సును గట్టిగా చేసుకో) అని పలికింది. దీంతో ఔరంగజేబ్ తనకు కనపడమని కోరగా తాటిచెట్టు కంటే ఎత్తైన రూపం కనిపించడంతో అతను భీతిల్లి వెనుదిరిగాడు. కరో మన్‌ఘట్ అన్న పేరే కర్మన్‌ఘాట్‌గా మారింది.

### నిత్యపూజలు

స్వామివారి ఆలయంలో నిత్యపూజలు జరుగు తుంటాయి. రోజూ వందలాది మంది భక్తులు స్వామి వారి దర్శనం కోసం వస్తుంటారు. ఈ ఆలయ ప్రాంగణంలో పలు ఉపాలయాలను నిర్మించారు.

ప్రశాంతమైన వాతా వరణంలో వుండే ఆలయంలో స్వామివారి మూలవిరాట్ విగ్రహాన్ని దర్శించుకుంటే మనసుకు ప్రశాంతత చేకూరు తుంది. కొత్తగా కొనుగోలు చేసిన మోటార్ వాహనాలకు ఇక్కడ పూజ చేయిం చడం సంప్రదాయం. నిత్యం అనేక వాహనాలకు శకట పూజ జరుగుతుంది.

### ఇలా చేరుకోవచ్చు

హైదరాబాద్ నగరంలోని ఇన్నర్ రింగ్‌రోడ్డు సమీపంలో ఆలయం వుంది.

దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్‌ల నుంచి చేరుకోవచ్చు.

మీర్‌పేట్, జిల్లెల్లగూడ, నాదర్‌గుల్, ఆర్.ఎన్.రెడ్డినగర్...తదితర శివారు ప్రాంతాలకు వెళ్లే సిటీ సర్వీసులు కర్మన్‌ఘాట్ మీదుగానే వెళుతాయి.

# ఆపదలో ఆదుకునే నారసింహుడు



నరసింహస్వామి తన భక్తుడైన ప్రహ్లాదుడిని రక్షించడం కోసమే ఆవిర్భవించాడు కనుక, భక్తులను ఆదుకోవడంలోను .. అనుగ్రహించడంలోను ఆయన ఎంత మాత్రం ఆలస్యం చేయడని అంతా విశ్వసిస్తుంటారు. ఆ స్వామి కొలువైన ప్రాచీనమైన క్షేత్రాల్లో ప్రకాశం జిల్లా పరిధిలో గల 'సింగరాయ కొండ' ఒకటిగా కనిపిస్తూ వుంటుంది. ఈ క్షేత్రం మహిమాన్వితమైనదని చెప్పబడే ఎన్నో సంఘటనలు ఇక్కడ కథలు .. కథలుగా వినిపిస్తూ వుంటాయి.

పూర్వం ఈ స్వామిని అర్చించే పూజారి, పసివాడైన తన బిడ్డతో సహా ఆలయానికి వెళ్లి, స్వామివారికి నైవేద్యం సమర్పించి వెనుతిరిగాడట. తన బిడ్డను ఆలయంలో మరిచిపోయి వెళ్లిన ఆయనకి, చాలా సేపటి తరువాత ఆ విషయం గుర్తుకు వచ్చింది. తన మతిమరుపుకు తిట్టుకుంటూ, పరుగు పరుగున ఆలయం దగ్గరికి చేరుకున్నాడు. పిల్లవాడు ఆకలితో ఏడుస్తూ ఉంటాడని అనుకుంటూ, ఆతృతగా తలుపులు తెరిచాడు.

ఆలయంలో ఆడుకుంటోన్న పిల్లవాడిని చూసి ఆనందంతో పొంగిపోయాడు. పిల్లవాడిని అక్కున చేర్చుకుని "ఆకలి వేయలేదా?" అని అడిగితే, నరసింహస్వామి మూర్తిని చూపించి ఆయన తనకి అన్నం తినిపించాడని చెప్పాడట. స్వామి ఇక్కడ ప్రత్యక్షంగా ఉన్నాడని చెప్పడానికి ఇదొక నిదర్శనమని చెబుతుంటారు. ఇక్కడి నారసింహుడు మనసున్నవాడనీ .. మహిమగలవాడనీ .. ఆపదలో ఆదుకునే బంధువని విశ్వసిస్తుంటారు.

### ఈ శకునం శుభసూచకమే !

ఏదైనా ఒక ముఖ్యమైన పనిమీద ఎక్కడికైనా వెళ్లాలని అనుకున్నప్పుడు, శకునం చూసుకుని బయలుదేరుతూ వుంటారు. కాస్త ఆలస్యమైనా మంచి శకునం చూసుకునే అడుగు బయటికి పెడుతున్నపుడు స్వామిని తలచుకుని వెళితే సఫలీకృతమవుతుందనే విశ్వాసం .


జన్మదిన శుభాకాంక్షలు
వెలిగే సూర్యుణ్ణి చూసి చీకటి భయపడుతుంది.
నిరంతరం శ్రమించే వారిని చూసి
ఓటమి భయపడుతుంది
ప్రజా నాయకుడ్ని చూసే ప్రజలు ఆదరిస్తారు అలాంటి
గా॥ శ్రీ చొక్కాకుల వెంకటరావు గార్కి
జన్మదిన శుభాకాంక్షలు
మీ...
పవన్
గా॥ శ్రీ॥ చొక్కాకుల వెంకటరావు గారు
బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు
లక్ష్మి ఎంటర్‌ప్రైజెస్ అధినేత,
చొక్కాకుల ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు


గా॥ శ్రీ చొక్కాకుల వెంకటరావు గార్కి
హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
స్నేహశీలి, మృదుస్వభావి అయిన గా॥ శ్రీ చొక్కాకుల వెంకటరావు గారి,
అందరి మన్ననలు పొందిన
ప్రజానాయకుడికి ఇవియే మా జన్మదిన శుభాకాంక్షలు.
ప్రతీ ఏడూ పుట్టిన రోజు పండగలు జరుపుకోవాలని ప్రజా ఆకాంక్ష...
జన్మదిన శుభాకాంక్షలతో...
LEP
M/s LEP FIBRES
D-27, Industrial Estate Marripalem
Visakhapatnam 530007
Tel.: 0891-2558535
Email: lepfibres@gmail.com
Website : www.lepfibres.com
గా॥ శ్రీ॥ చొక్కాకుల వెంకటరావు గారు
లక్ష్మి ఎంటర్‌ప్రైజెస్ అధినేత,
చొక్కాకుల ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు


జన్మదినోత్సవ శుభాకాంక్షలు
జనం మెచ్చిన నేత... జన హృదయ విజేత
వేసే ప్రతి అడుగులో స్పష్టత...
చేసే పనిలో నిబద్ధత...
కలగలిపితే మా ప్రియతమ నాయకుడు
గా. శ్రీ చౌక్కాకుల వెంకటరావు గారు
ప్రజాసేవా కార్యక్రమాలకు పెట్టని కోటగా ఉంటూ
ఆర్తులకు ఆదుకునే మా అన్నదాతకు
జన్మదినోత్సవ శుభాకాంక్షలు
మీసాల అప్పారావు
బిజెపి సీనియర్ నాయకులు


జన్మదినోత్సవ శుభాకాంక్షలు
గా. శ్రీ చౌక్కాకుల వెంకటరావు గార్కి
హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలతో...
మీ... పి.ఎ.
భూషణం


జన్మదిన శుభాకాంక్షలు..
చెరగని చిరునవ్వే మీ ఆయుధం
మీ ఆత్మీయత, అనురాగాలే మీ బలం
అనునిత్యం ప్రజాశ్రేయస్సు కోసం తపిస్తూ
మరింత ఉత్సాహంగా ప్రకాశిస్తూ
మీ ప్రజాజీవితంలో
మరెన్నో విజయాలు సాధించాలని
మనస్ఫూర్తిగా కోరుకుంటూ
గా. శ్రీ చౌక్కాకుల వెంకటరావు గార్కి
హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు..
గా॥ శ్రీ॥ చౌక్కాకుల వెంకటరావు గారు
చౌక్కాకుల రామకృష్ణ
తర్రా సతీష్
చిల్లా గోవింద్


జన్మదిన శుభాకాంక్షలు..
వెలిగే సూర్యుడ్ని చూసి ...
చీకటి భయపడుతుంది.
నిరంతరం శ్రమించే వారిని చూసి ...
ఓటమి భయపడుతుంది.
తన చెమట చుక్కన్ని సేద్యంగా
చేసుకొని పది మందికి అన్నం పెట్టే కృషీవలుడు ...
గా॥ శ్రీ చౌక్కాకుల వెంకటరావు గార్కి
హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలతో...
గా॥ శ్రీ॥ చౌక్కాకుల వెంకటరావు గారు
రమణరెడ్డి
జి.వి.ఎం.సి 11వ వార్డు
శాంతి స్వరూప్
జి.వి.ఎం.సి 11వ వార్డు


గా॥ శ్రీ చౌక్కాకుల వెంకటరావు గార్కి
హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు
చరిత్ర సృష్టించేవాళ్ళు ఎప్పుడూ
మాటలు చెప్పరు...
చేతలతో చేసి చూపిస్తారు...
ప్రజలకు మంచి చేయాలన్న తపన
ప్రజా సేవలో ముందుకు వెళ్తున్న
మీ తీరు అందరికీ ఆదర్శం... మార్గదర్శకం...
మా ప్రియతమ నేతకు
గా॥ శ్రీ॥ చౌక్కాకుల వెంకటరావు గార్కి
హార్థిక శుభాకాంక్షలు
ఎల్లవేళలా మీ శ్రేయస్సు కాంక్షించే ....
గా॥ శ్రీ॥ చౌక్కాకుల వెంకటరావు గారు
శ్రీ శుభ గృహఫుడ్స్
స్వీట్స్, బేకరి & హోమ్‌ఫుడ్స్
మద్దిలపాలెం